స్వమాన మాసము 01.05.2016

## స్వమాన వారము - 1

స్వయంగా భగవంతుడే వచ్చి మనకు గౌరవాన్ని ఇస్తున్నారు మరియు మన స్వమానాన్ని మనకు గుర్తు చేస్తున్నారు. మనమెంత గొప్పవారిమో/బాబా మనల్ని ఎంత గొప్పవారిగా తయారు చేసారో, స్వయం కూడా స్వయాన్ని అంతే గొప్పవారిగా భావించాలి. మన మాటలు కూడా స్వమానయుక్తంగా ఉండాలి. మన కర్మలలో స్వమానము కనిపించాలి. సంకల్పాలలో ఎంతగా స్వమానము నిండి ఉంటుందో అంతగా సంకల్పాలు శ్రేష్ఠంగా మరియు శక్తిశాలిగా ఉంటాయి. స్వమానము, ఆత్మ అభిమానానికి సర్వ శ్రేష్ఠ స్థితి. స్వమానము, మనసును స్థిరంగా చేస్తుంది. ఈ విధంగా కర్మయోగము సరళమవుతుంది.

మరి ఈ వారము కర్మయోగము కోసం మనం ప్రాణప్రదమైన బాప్‌దాదా ద్వారా మనకు లభించిన భిన్న భిన్న స్వమానాలను అభ్యసిద్దాం –

**మొదటి రోజు** – నేను బ్రాహ్మణ కులానికి దీపమును... నేను సదా నా శ్రేష్ఠ స్మృతి అనే జ్యోతితో బ్రాహ్మణ కులానికి మంచి పేరును తెస్తాను....

**రెండవ రోజు** – నేను ప్రపంచంలోని అందరికన్నా చాలా భాగ్యశాలి ఆత్మను... నాకు సాక్షాత్తూ భగవంతుడే తల్లి-తండ్రి, శిక్షకుడు మరియు సద్గురువు రూపంలో పాలన ఇస్తున్నారు...

**మూడవ రోజు** – నేను నిశ్చింత చక్రవర్తిని... సంగమయుగం, మూలవతనం మరియు స్వర్గ రూపీ బేగమ్‌పురాలకు నేను చక్రవర్తిని... అక్కడ ఏ బాధా లేదు, కేవలం సంతోషమే సంతోషము...

**నాల్గవ రోజు** – నేను లైట్ హౌస్ మరియు మైట్ హౌస్‌ను... పూర్తి ప్రపంచానికి నానుండి లైట్ మరియు మైట్ లభిస్తుంది...

**ఐదవ రోజు** – నేను విజయి రత్నాన్ని... విజయము నా జన్మసిద్ధ అధికారము...

**ఆరవ రోజు** – నేను హీరో పాత్రధారిని... పూర్తి కల్పము నేను సృష్టి రంగస్థలంపై హీరో పాత్రను ప్లే చేసాను...

**ఏడవ రోజు** – నేను పరమాత్మ ఛత్రఛాయ క్రింద ఉన్నాను... వరదాత అయిన భగవంతుని ఆశీర్వాద హస్తము నా తలపై ఉంది...

- **ధారణ - సరళత**
  - ‘ఎవరైతే సరళంగా ఉంటారో వారి యోగం కూడా సరళంగా జరుగుతుంది.’
  - ‘ఎవరైతే సరళంగా ఉంటారో వారి జీవితంలోని విఘ్నాలు కూడా సరళంగా అయిపోతాయి.’
  - ‘ఎవరైతే సరళంగా ఉంటారో వారికోసం పురుషార్థం కూడా సరళమైపోతుంది.’ **– శివ భగవానువాచ**
- **చింతన –**
  - స్వమానము అంటే ఏమిటి?
  - కర్మయోగంలో స్వమానము యొక్క పాత్ర ఏమిటి?
  - స్వమానము గురించి బాబా చెప్పిన 5 మహావాక్యాలను చెప్పండి?
  - బాబా మనకు ఏమేమి స్వమానాలు ఇచ్చారు? స్వమాన మాలను తయారు చెయ్యండి.